



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com


మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శనివారం 09 ఆగష్టు 2025


## పార్క్ స్థలం కబ్జాకు
# అక్రమార్కుల పన్నాగం

- ఫిర్యాదు చేసిన పట్టించుకోని యంత్రాంగం
- తూతూ మంత్రంగా అధికారుల చర్యలు
- కబ్జాకు గురవుతున్న విలువైన పార్క్ స్థలాలు
- ప్రభుత్వ స్థలాలను, పార్కులను కాపాడాలని స్థానికుల డిమాండ్






**జిన్నారం మేజర్ న్యూస్:**
బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని విలువైన ప్రభుత్వ భూముల్ని అమాంతం కబ్జా చేసేందుకు పెద్ద ఎత్తున అక్రమార్కులు పన్నాగం పన్నారు. భూములు కబ్జాకు గురవుతున్నాయని ఈ వ్యవహారంపై ఏప్రిల్ 18వ తారీకు స్థానికుల ఫిర్యాదు మేరకు అధికార యంత్రాంగం కదిలింది. వివరాల్లోకి వెళితే.. మున్సిపాలిటీలోని ప్రభుత్వ పార్కులు అక్రమంగా కబ్జాకు గురవుతున్నాయని ఫిర్యాదులు రావడంతో గతంలో పనిచేసిన అధికారులు తాసిల్దార్, మున్సిపల్ కమిషనర్, సర్వేయర్ బొల్లారం మున్సిపల్ పరిధిలోని సర్వీస్ రోడ్ సమీపంలో గల సర్వే సంఖ్య 36 లో ఉన్న ప్రభుత్వ భూమిపై కబ్జాదారుల కన్ను

మిగతా 2 లో..

## రక్షాబంధన్ రాఖీపౌర్ణమి
# ఆత్మీయతకు రక్షణకవచం

- సుప్రసిద్ధ చిత్రకారులు .........రుస్తుం

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**
రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకుని శుక్రవారం రోజున రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో "రాఖీ రక్షణ కవచం" రాఖీపున్నమి చిత్రాన్ని అంతర్జాతీయ






మిగతా 2 లో..

## అధికారుల పనితీరుపై
# కలెక్టర్ ఆగ్రహం....

2 లో..

## ఏ పార్టీ టికెట్ ఇస్తే
# ఆ పార్టీలోనే ఉంటాం

- సొంత పార్టీ టికెట్ ఇవ్వకపోతే పక్క పార్టీలోకి
- ఇది నేటి రాజకీయ నాయకుల ట్రెండు
- ప్రజల ఓటు తీర్పే ఫైనల్!

**కొండాపూర్ మేజర్ న్యూస్**
త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల దిశగా రాజకీయ కదలికలు వేగం పుంజుకున్నాయి. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామపంచాయతీ సర్పంచ్ వంటి పదవులు ఖాళీ కావడంతో ప్రధాన పార్టీల్లో టికెట్ల కోసం లాబీయింగ్



మిగతా 2 లో..

## రాష్ట్రంలో భారీగా పెట్టుబడులే లక్ష్యంగా నూతన
# పారిశ్రామిక విధానాన్ని అమలు

- యంగ్ ఇండియా పాలసీ యువత భవిష్యత్తుకు బలమైన పునాది.
- పెట్టుబడులకు ఆధునిక ప్రపంచం హైదరాబాద్...ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు.
- పరిశ్రమలలో నూతన ఉద్యోగాల కల్పన , కార్మికుల జీవితాల్లో వెలుగులు ... మంత్రి డా. వివేక్ వెంకటస్వామి

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....**
రాష్ట్రంలో భారీగా పెట్టుబడులే లక్ష్యంగా నూతన పారిశ్రామిక విధానాన్ని అమలు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని,యంగ్ ఇండియా పాలసీ యువత భవిష్యత్తుకు బలమైన పునాది నిలుస్తోందని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా రుద్రారంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి , కలసి 562 కోట్లతో తోషిబా విద్యుత్ పరికరాల రెండు యూనిట్లను ప్రారంభించి, మరో యూనిట్‌కు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వివేక్ వెంకటస్వామి, శ్రీధర్ బాబు ముఖ్య అతిథులుగా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు . అనంతరం పరిశ్రమలో ఏర్పాటుచేసిన సభలో వారు మాట్లాడారు . ఈ సందర్భముగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో భారీగా పెట్టుబడులే




మిగతా 8 లో..

# పార్క్ స్థలం కబ్జాకు అక్రమార్కుల పన్నాగం

(మొదటి పేజీ తరువాయి..)

పడింది. స్థానికు ల ఫిర్యాదుల మేరకు రెవెన్యూ, మున్సిపల్ అధికారుల సమక్షంలో సర్వే సంఖ్య 36లోనీ 34 గుంటల స్థలన్నీ పార్కుకు కేటాయించడం జరిగిందని సూచిక బోర్డు పెట్టినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ కి తాసిల్దార్ ఇట్టి స్థలాన్ని అప్పగించారు. తాసిల్దార్, బొల్లారం మున్సిపల్ కమిషనర్ మారిన ఇప్పటివరకు స్థలంలో ఎలాంటి మొక్కలు నాటకుండా వదిలివేశారు. పార్కు రక్షణకు ప్రహరీ గోడ, కంచ కూడా వేయకుండా విస్మరించారు. ఈ భూమి పార్కు ఏర్పాటుకు కేటాయించినట్లు అధికారులు చెబుతున్నారు. కాగా గత కొన్ని రోజులుగా ఈ భూమిని కొంతమంది కబ్జాదారులు కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ పార్క్ స్థలాన్ని ప్రజల అవసరాల మేరకు చెట్లను నాటి పార్కు స్థలం కాపాడాలని స్థానిక ప్రజలు అధికారులను కోరుతున్నారు.

**మొక్కలు నాటి పార్కులను పరిరక్షిస్తాం**

బొల్లారం మున్సిపల్ కమిషనర్ బి.కిషన్ వివరణ కోరగా త్వరలో అన్ని పార్కులను పరిశీలించి ప్రహరీ గాని ఫెన్సింగ్ ఏర్పాటు చేసి మొక్కలను నాటుతాం. ప్రభుత్వ పార్కులను కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదు చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.

# ఏ పార్టీ టికెట్ ఇస్తే ఆ పార్టీలోనే ఉంటాం

(మొదటి పేజీ తరువాయి..)

ముమ్మరమైంది. “టికెట్ ఇస్తే పార్టీలో ఉంటాం, లేకపోతే మరో పార్టీ వైపు వెళ్తాం” అనే తతంగం కొంతమంది నాయకుల నోటి మాటగా మారింది. రూలింగ్ పార్టీ ఏదైతే ఉందో, ఆ పార్టీ కవచం వేసుకుని వ్యాపారాలు చేసుకోవడం, కాంట్రాక్టులు పొందడం కొంతమంది నేతల ప్రధాన లక్ష్యమైపోయింది. “సేఫ్టీ” పేరుతో అధికార పార్టీకి చేరిపోతూ స్వార్థ ప్రయోజనాలు సాధించడం, వ్యాపార అడ్డంకులు తొలగించుకోవడం వంటి చర్యలు బహిరంగ రహస్యమైపోయాయి. ఇక జీవితకాలం ప్రజాప్రతినిధులుగా కొనసాగాలని అత్యాశతో కొత్తవారికి అవకాశమివ్వకుండా పార్టీలు మారుతూ, టికెట్లు దక్కించుకునేందుకు ఆర్థిక శక్తిని వినియోగించే నేతల సంఖ్య పెరుగుతోంది. కొంతమంది అయితే ప్రజా పరిధిలో కష్టపడి ఎదగడం కంటే, పరిస్థితులకు అనుగుణంగా ఏ పార్టీ పనికొస్తే ఆ పార్టీని వాడుకోవడానికే ముందుకు వస్తున్నారు. ప్రజలు మాత్రం ఈ రాజకీయ రంగు మార్పులను గమనిస్తున్నారు. ఎవరు నిజంగా ప్రజల్లో ఉంటూ సేవ చేస్తున్నారో, ఎవరు స్వార్థం కోసం మాత్రమే పార్టీలు మారుతున్నారో తెలుసుకుని ఓటు వేయాలనే సంకల్పం వ్యక్తం చేస్తున్నారు. “పార్టీ మార్పుల ఆటలతో మమ్మల్ని మోసం చేయలేరు. నిజమైన ప్రజా సేవకులకే మా ఓటు” అని గ్రామీణులు స్పష్టం చేస్తున్నారు.

# రక్షాబంధన్ రాఖీపౌర్ణమి ఆత్మీయతకు రక్షణకవచం



(మొదటి పేజీ తరువాయి..)

చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాఖీపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాఖీ పౌర్ణమి అక్కాచెల్లి అన్నాతమ్ముళ్ల ఆత్మీయ బంధానికి రక్షణ కవచం రక్షాబంధన్ అని తరతరాలుగా భారతదేశ సంస్కృతులు ఉమ్మడి కుటుంబాల ఆత్మీయత అనుబంధాలు ప్రేమానురాగాలు వాచ్ఛల్యానికి ఎల్లవేళలా విడిపోని బంధమై కళాత్మక జీవన సౌందర్యాన్ని బలోపేతం చేస్తూ పరిమళిస్తుంటాయన్నారు. ప్రపంచ దేశాలకు అంతుపట్టని భారతజాతి సంస్కృతి సంప్రదాయం ఆచార వ్యవహారాలు ఉమ్మడి కుటుంభం భిన్నత్వంలో ఏకత్వం ఐక్యత వారిని మంత్ర ముగ్ధులను చేస్తున్నవని, మన సంస్కృతిని ఎల్లవేళలా కాపాడుకుంటూ రాఖీ పౌర్ణమి అందరి జీవితాల్లో సుఖసంతోషాలు శాంతిసౌభాగ్యాలు ఐకమత్యం, పెంపొందించాలని మానవతా చిత్రకారులు రుస్తుం ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, రహీమ్, సాధిక్, నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుం, నేచర్ ఆర్టిస్ట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ రుబినారుస్తుం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మవారి పల్లకి సేవ



**పాపన్నపేట మేజర్ న్యూస్:**

ఏడుపాయల వన దుర్గా భవానీ అమ్మవారి పల్లకి సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతి పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. అందులో భాగంగా శుక్రవారం నాడు అమ్మవారికి పల్లకి సేవ నిర్వహించారు. ఉత్సవ విగ్రహాన్ని ఆలయ పరిసరాల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పూజారులు, ఆలయ అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి పల్లకి సేవలో పాల్గొన్నారు.

# అధికారుల పనితీరుపై కలెక్టర్ ఆగ్రహం....

**మద్దూర్/మేజర్ న్యూస్...**



మద్దూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తహసిల్దార్ కార్యాలయం తో పాటు మండలంలోని లద్నూర్ గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు అందుతున్న వైద్య సేవలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. లద్నూర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ముగ్గురు డాక్టర్లకు కేవలం డాక్టర్ సుధీర్ రాజు మాత్రమే విధులకు హాజరు కావడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లద్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫైలేరియా తోపాటు బీపీ పేషెంట్లకు కావలసిన మాత్రలు అందివ్వడం లేదని పలువురు రోగులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఫైలేరియా మందులు బీపీ పేషెంట్లకు మాత్రలు అందుబాటులో లేకపోవడం ఏమిటని జిల్లా వైద్యాధికారి డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ధనరాజ్ కి ఫోన్ చేసి ప్రశ్నించారు. గ్రామాలలో సీజనల్ వ్యాధుల పట్ల ఫైలేరియా వ్యాధిగ్రస్తుల పట్ల ప్రత్యేక చొరవ చూపి గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డి ఎం అండ్ హెచ్ ఓ ను కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఆప్తాల్మిక్ అసిస్టెంట్ డాక్టర్ భాస్కర్ రెడ్డి కి వీడియో కాల్ చేసి మాట్లాడగా ఫీల్డ్ లో లేదని తెలుసుకొని అతనిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి డిప్యూటేషన్ పై వెళ్లిన రైతుల పట్ల తమ డిప్యూటేషన్ను రద్దు చేయాలని జిల్లా వైద్యాధికారి కి ఆదేశించారు. త్వరలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేయవలసిన మరమత్తు పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు ఆదేశించారు. అంతకుముందు మద్దూరు మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని

# మండలంలో ఘనంగా వరలక్ష్మి వ్రతాలు.....

**మద్దూరు/మేజర్ న్యూస్....**



మద్దూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో వరలక్ష్మీ వ్రత మహోత్సవాలను మహిళలు భక్తిశ్రద్ధలతో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. గాగిల్లాపూర్ కాళికామాత ఆశ్రమంలో అర్చకుడు తాటికొండ అగాచారి, మద్దూర్ రామాలయంలో అర్చకులు పానుగంటి తిరుపతయ్య ఇలా ఆధ్వర్యంలో మహిళలచే వరలక్ష్మీ రథాలను జరిపించారు. కాళికామాత ఆశ్రమ వ్యవస్థాపకురాలు తల్లి మహిళలకు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు ఆశ్రమంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి పాఠశాల ఆధ్వర్యంలో రాఖీ పండగ

## ఆధ్యాత్మిక ప్రాముఖ్యత. రక్షాబంధన్. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్.



**పటాన్ చెరు మేజర్ న్యూస్.....**

పటాన్ చెరు మండలంలోని ముత్తంగి గ్రామంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు మరియు పాఠశాల సిబ్బంది కలిసి శుక్రవారం ముందస్తు రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక సంఘ సేవకులైన రాంరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ వైద్యులు డా. దయాకర్ రెడ్డి మరియు ట్రాఫిక్ ఎస్.ఐ. ఎ. వెంకట్ రెడ్డి కి రాఖీ కట్టి విద్యార్థిని, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్ మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రాఖీ పౌర్ణమి (రక్షాబంధన్) యొక్క విశిష్టతను విద్యార్థులకు



తెలియజేశారు.రాఖీ పౌర్ణమి (రక్షా బంధన్) హిందూ సంప్రదాయంలో అన్నా-చెల్లెళ్ల ప్రేమ, అనుబంధానికి ప్రతీక. ఈ పర్వదినం ప్రధానంగా శ్రావణ మాస పౌర్ణమి రోజున జరుపుకుంటారని. దీని విశిష్టత ఇలా ఉంటుంది పౌరాణిక నేపథ్య ఇంద్రాణ – ఇంద్రుడు కథ దేవాసుర సంగ్రామంలో ఇంద్రుడు విజయం సాధించేందుకు, ఇంద్రాణి తన భర్త చేతికి రక్షాసూత్రం కట్టి ఆశీర్వదించిందని విశ్వసిస్తారు. శ్రీకృష్ణ ద్రౌపది మహాభారతంలో శిశుపాల వధ సమయంలో శ్రీకృష్ణుడి చేతికి గాయం అవ్వగా, ద్రౌపది తన చీరతో చుట్టి రక్తాన్ని ఆపింది. ఆ కృతజ్ఞతగా శ్రీకృష్ణుడు ఆమెకు జీవితాంతం రక్షణ వాగ్దానం చేశాడు.బలిచక్రవర్తి లక్ష్మీదేవి వామనావతారంలో విష్ణువు బలిని పాతాళంలో ఉంచినప్పుడు, లక్ష్మీదేవి బలికి రాఖీ కట్టి, అతన్ని తన అన్నగా భావించి, విష్ణువు తిరిగి వైకుంఠానికి రావాలని కోరిందని కథ.

ఆధ్యాత్మిక ప్రాముఖ్యత..

రక్షాసూత్రం: రాఖీ కట్టడం అంటే కేవలం అలంకారమే కాదు, అన్న తన చెల్లెకు జీవితంలో సుఖం, రక్షణ కలిగించాలని సంకల్పం. పుణ్యకాలం: ఈ రోజున చంద్రమండల శోభ పుష్కలంగా ఉంటుంది, ఇది బంధాన్ని బలపరుస్తుందనే నమ్మకం ఉంది.ఉపవాసం పూజ: చాలామంది చెల్లెళ్లు ఉదయం ఉపవాసం చేసి అన్నకు రాఖీ కట్టి, అతనికి దీర్ఘాయుష్మాన్ భవ అని ఆశీర్వదిస్తారు. శ్రావణ పౌర్ణమి విశిష్టత...అదే రోజు యజ్ఞోపవీతం (జనేయు) మార్పు, ఉపాకర్మ వంటి వేదపరమైన కర్మలు జరుగుతాయి.కొన్ని ప్రాంతాల్లో ఝూలన్ పూర్ణిమ, కృష్ణుడి ఊయల సేవ కూడా చేస్తారు.దక్షిణ భారతంలో అవని అవిట్టం అనే పేరు. వచ్చిందని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరలక్ష్మి వ్రత పూజా కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్స్ సింధు ఆదర్శ రెడ్డి

**రామచంద్రపురం మేజర్ న్యూస్**

%పవిత్ర శ్రావణ శుక్రవారం సందర్భంగా నిర్వహించిన వరలక్ష్మి వ్రతం సందర్భంగా, ఈరోజు భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఏ.ఐ.జీ కాలనీలో పలు మహిళా బి.ఆర్.ఎస్ నాయకుల ఇళ్లకు వెళ్లి వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి గారు. ఈ సందర్భంగా మహిళలతో స్నేహపూర్వకంగా ముచ్చటించి, పండుగ ఆనందాలు పంచుకున్నారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని వారు ఆకాంక్షించారు. వారితో రాణి యాదవ్,శ్రీలత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



# యూరియా కోసం రైతుల పడిగాపులు....

**మద్దూర్/మేజర్ న్యూస్...**




యూరియా కోసం రైతులు మద్దూరు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు రైతులు సాయంకాలం వరకు పడిగాపులు కాసిన సంఘటన మద్దూరు మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. రైతులకు సరిపడా ఎరువులు రాష్ట్ర ప్రభుత్వం అందించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రైవేటు ఫర్టిలైజర్ దుకాణ్ దారులకు అందించిన ఎరువు బస్తాల పట్ల అధిక ధరలకు అమ్ముతూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అరకొర వసతిగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి పంపిణీ చేసిన యూరియా బస్తాల కోసం గంటల తరబడిగా రైతులు నిరీక్షణ చేశారు. ఒకే పాస్ బుక్ కి రెండు బస్తాల చొప్పున యూరియా బస్తాలు పంపిణీ చేయడంతో రైతులు తీవ్ర ఆందోళన చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే రైతులకు కావాల్సిన పర్టిలైజర్స్ ని అందుబాటులోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు.

# ప్రత్యేక అధికారి సందర్శన

**రామాయంపేట మేజర్ న్యూస్**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిజాంపేట మండలం కల్వకుంట గ్రామంలో శుక్రవారం మండల ప్రత్యేక అధికారి దేవకుమార్ పారిశుద్ధ్య నిర్వహణ, అంగన్వాడీ సెంటర్ లను సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వర్షాలు పడుతున్న నేపథ్యంలో నిల్వ నీటిని తొలగించాలని లేనిచో దోమలు వాటి సంతతిని పెంచుకొని మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులు ప్రభలే అవకాశం ఉందన్నారు.పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలను చెత్త ను ఎప్పటికప్పుడు తొలగిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు అందుతున్న విద్యా సౌకర్యాలను పరిశీలించారు. అదేవిధంగా గ్రామ నర్సరీని పరిశీలించి రైతులకు,ఇంటి అవసరాల కోసం మొక్కలను అందజేసి వాటిని నాటే విధంగా అవగాహన కల్పించాలని గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి డ్రై డే ను పకడ్బందీగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలోవ్యవసాయ సంచలకులు రాజనారాయణ, వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, కార్యదర్శి కవిత, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గారెడ్డి పేదల మనిషి విమర్శిస్తే ఖబర్దార్

## ఆత్మ కమిటీ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షులు ప్రభు

**కొండాపూర్ మెజర్ న్యూస్**



టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పై దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై పార్టీ మండల అధ్యక్షులు, ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు తీవ్రంగా స్పందించారు.జగ్గారెడ్డి అట్టడుగు స్థాయి నుండి ఎదిగి, ప్రజల్లోనే కలిసిమెలిసి జీవించి, మూడుసార్లు ఎమ్మెల్యేగా సేవలందించిన పేదల మనిషి అని వై ప్రభు అన్నారు. పేదల సమస్యలు వింటూ, ఎల్లప్పుడూ వారితో ఉండే నాయకుడి మీద విమర్శలు చేయడం ఏంటని మండిపడ్డారు.“ప్యాకేజీ ఇచ్చి బి ఫామ్ తెచ్చుకొని ఎంపీగా పనిచేసిన నువ్వు సంగారెడ్డి నియోజకవర్గానికి ఏ అభివృద్ధి చేశావు చెప్పాలి. ప్రజల్లో నుంచి వచ్చిన మా నేత జగ్గారెడ్డిని విమర్శించే స్థాయి నీకుందా?” అని వై ప్రభు ప్రశ్నించారు. జగ్గారెడ్డి పై ఇలాంటి వ్యాఖ్యలు మళ్లీ చేస్తే “ఖబర్దార్” అని ఘాటుగా హెచ్చరించారు.

# రాష్ట్ర స్థాయి ఖోఖో టోర్నమెంటుకు బయలుదేరిన భవన్స్ విద్యార్థులు

**రామచంద్రాపురం: మేజర్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తుని ప్రాంతంలో గల పక్కాయరావు పేటలో శ్రీ ప్రకాష్ విద్యా నికేతన్ పాఠశాలలో ఆగస్టు 9 నుండి 11వ తేదీ వరకు జరిగే సౌత్ జోన్ సీబీఎస్సీ క్లస్టర్ రాష్ట్ర స్థాయి ఖోఖో క్రీడా టోర్నమెంట్ లో ఆడేందుకు రామచంద్రాపురంలోని భెల్ టౌన్షిప్ లో గల భారతీయ విద్యా భవన్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు శుక్రవారం బయలుదేరారు. గర్ల్స్, బాయ్స్ అండర్ 14 మరియు అండర్ 17 కేటగిరీలో భవన్స్ విద్యార్థులు సుమారు 39 మంది పాల్గొననున్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన సీబీఎస్సి సౌత్ జోన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఈ మెగా టోర్నమెంట్లో పాల్గొననున్నారు. భవన్స్ విద్యార్థులు మంచి ప్రతిభ చూపి పాఠశాలకు పేరు తీసుకురావాలని విద్యా ర్థులకు ప్రిన్సిపల్ ఉమా శాస్త్రి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులతో పాటు టోర్నమెంట్ కు పిఈటి లు సందీప్ రెడ్డి, హారిక బయలుదేరి వెళ్లారు.



# వేస్ట్ డీకంపోజర్ తయారీపై రైతులకు అవగాహన కార్యక్రమం



**రామాయంపేట మేజర్ న్యూస్**

రామయంపేట, ఆగష్టు 8, 2025 – రామయంపేట మండలం, పట్టణ శివారులోని రైతు రాజు పొలంలో గురువారం వేస్ట్ డీకంపోజర్ ద్రావణం తయారీపై క్షేత్రస్థాయి ప్రదర్శన మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకుల రాజనారాయణ రైతులతో మాట్లాడుతూ, వేస్ట్ డీకంపోజర్ వాడకం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలను వివరించారు.వేస్ట్ డీకంపోజర్ అనేది ఒక జీవన ద్రావణం (%bio-solution%) అని, ఇది వ్యవసాయ వ్యర్థాలను త్వరగా కుళ్ళింపజేసి విలువైన సేంద్రియ ఎరువుగా మారుస్తుందని ఆయన తెలిపారు. దీనివల్ల పొలంలో సేంద్రియ పదార్థాలు పెరిగి, నేల సారవంతంగా మారుతుందని చెప్పారు.వేస్ట్ డీకంపోజర్ వాడకం వల్ల కలిగే ముఖ్య లాభాలు: ఖర్చుల తగ్గింపు: రసాయన ఎరువులు, పురుగుమందుల ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. ఒక చిన్న బాటిల్ వేస్ట్ డీకంపోజర్ తో పెద్ద మొత్తంలో కంపోస్ట్ తయారు చేసుకోవచ్చు.లి నేల ఆరోగ్యం మెరుగుదల: వేస్ట్ డీకంపోజర్ నేలలో సూక్ష్మజీవుల సంఖ్యను పెంచుతుంది. ఇది నేల గాలి, నీరు ప్రసరించే సామర్థ్యాన్ని మెరుగుపరిచి, భూమిని మరింత ఆరోగ్యంగా ఉంచుతుంది.లి నీటి ఆదా: వేస్ట్ డీకంపోజర్ తో తయారైన సేంద్రియ ఎరువులు నేలలో నీటిని ఎక్కువ కాలం నిల్వ ఉంచుతాయి. దీనివల్ల తక్కువ నీటితోనే పంటలకు తేమ లభిస్తుంది, నీటి వినియోగం తగ్గుతుంది. పోషకాల లభ్యత: పంట వ్యర్థాలను కంపోస్ట్ చేయడం ద్వారా నేలకు అవసరమైన నత్రజని, భాస్వరం, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. పర్యావరణ పరిరక్షణ: పంట వ్యర్థాలను కాల్చివేయకుండా వేస్ట్ డీకంపోజర్ ఉపయోగించడం వల్ల వాయు కాలుష్యం తగ్గుతుంది.

## ఘనంగా వరలక్ష్మి వ్రతం

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**



పవిత్ర శ్రావణ మాసంలో ఆడపడుచులకు సౌభాగ్యాన్ని, ఐశ్వర్యాన్ని ఇచ్చే పండుగ వరలక్ష్మీ వ్రతం వరలక్ష్మీ దేవి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని, సకల సౌభాగ్యాలూ, ధనలాభం కలగాలని శ్రావణ శుక్రవారం వర లక్ష్మీవ్రతం జరుపుకుంటారు. శుక్రవారం వర లక్ష్మీవ్రతం పురస్కారించుకొని నియోజకవర్గంలోని దేవాలయా లలో మహిళలు పాల్గొని ప్రత్యేక పూజ లు నిర్వహిస్తూ వర లక్ష్మీ వ్రతం ఘనంగా నిర్వహిం చారు. జహీరాబాద్, మొగుడంపల్లి, ఝరా సంగం, కోహిర్, న్యాల్కల్, జహీరాబాద్ పట్టణం, గ్రామాలలో మహిళలు వరలక్ష్మి వ్రతం ఘనంగా నిర్వహించారు. చింతల్ గట్టు గ్రామంలో మహిళలు దుర్గా మాత ఆలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు ప్రదక్షిణలు చేస్తూ, ధన లాభం, స్వాలభాగ్యాన్ని, లక్ష్మీ దేవి కృప తో ఐశ్వర్యం కలుగాలని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలో వరలక్ష్మి వ్రతం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా వరలక్ష్మి వ్రతం

**ప్రత్యేక పూజలు చేసిన మహిళలు**

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**



పవిత్ర శ్రావణ మాసంలో ఆడపడుచులకు సౌభాగ్యాన్ని, ఐశ్వర్యాన్ని ఇచ్చే పండుగ వరలక్ష్మీ వ్రతం వరలక్ష్మీ దేవి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని, సకల సౌభాగ్యాలూ, ధనలాభం కలగాలని శ్రావణ శుక్రవారం వర లక్ష్మీవ్రతం జరుపుకుంటారు. శుక్రవారం వర లక్ష్మీ వ్రతం పురస్కారించుకొని నియోజకవర్గంలోని దేవాలయాలలో మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ వర లక్ష్మీ వ్రతం ఘనంగా నిర్వహించారు. జహీరాబాద్, మొగుడంపల్లి, ఝరాసంగం, కోహిర్, న్యాల్కల్, జహీరాబాద్ పట్టణం, గ్రామాలలో మహిళలు వరలక్ష్మి వ్రతం ఘనంగా నిర్వహించారు. చింతల్ గట్టు గ్రామంలో మహిళలు దుర్గా మాత ఆలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు ప్రదక్షిణలు చేస్తూ, ధన లాభం, స్వాలభాగ్యాన్ని, లక్ష్మీ దేవి కృప తో ఐశ్వర్యం కలుగాలని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలో వరలక్ష్మి వ్రతం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



## బేతయ్యకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన స్టీఫెన్.

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండలంలోని గొర్రె గొర్రెకల్ గ్రామానికి చెందిన, మే తరి బేతయ్య బీదరికంతో, అనారోగ్యంతో ,వృద్ధాప్య దశతో బాధపడుతున్నారు. బేతయ్య అవస్థను చూసిన అదే గ్రామానికి చెందిన స్టీఫెన్ , 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందించినారు. చిన్న వయస్సు గల స్టీఫెన్ ,పెద్దమనసుతో ఆర్థిక సహాయాన్ని అందించినందుకు బేతయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపినారు.

## ఎల్లమ్మ దేవతకు, అర్ధకిలో వెండి కిరీటం ,సమర్పించిన ఎస్ ఆర్ ఆర్ మార్ట్ బ్రదర్స్.



**వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి గ్రామ పొలిమేరలో వెలసిన, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవతకు, ఎస్ఆర్ఆర్ మార్ట్ బ్రదర్స్, యజమాని రవి కుటుంబ సభ్యులు 500 గ్రాములు (అర్ధ కిలో) వెండి కిరీటం చేయించి' వరలక్ష్మి వ్రతం సందర్భంగా దేవతకు సమర్పించినారు .రవి కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరు పూజలు నిర్వహించి ,ప్రజలకు సుఖ, శాంతి, ఆరోగ్యం, కలిగించాలని మొక్కులు మొక్కుకున్నారు .ఇట్టి పూజా కార్యక్రమం లో రవి కుటుంబ సభ్యులతో పాటు, గౌడ సంఘ సభ్యులు, మొదలగు వారు పాల్గొన్నారు.

## నిజాంపేటలో యూరియా కు కొరత లేదు.

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండలో శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి దేవ కుమార్, నిజాంపేట,కల్వకుంట, ల సొసైటీలను డీసీఎంస్ సందర్శించి ఫర్టిలైజర్ రికార్డ్స్ ను పరిశీలించి ప్రతి రోజు క్రయ విక్రయాలను ఆన్ లైన్ లో (POS\ మెషిన్ లొ)నమోదు చేయాలన్నారు. మండలంకు సరిపడా యూరియా ఎరువులను సరఫరా చేయడం జరుగుతుంది. రైతులు ఎవ్వరూ ఆందోళన చెందకండి. ఇప్పటి వరకూ నిజాంపేట మండలానికి 750 మెట్రిక్ టన్నుల యూరియా ను పంపించడం జరిగినది. గత సంవత్సరం తో పోలిస్తే ముందస్తు వర్షాల దృష్టా ఈ సంవత్సరం 500 మెట్రిక్ టన్నుల ను అదనంగా మండలానికి పంపడం జరిగినదన్నారు.అలాగే నానో యూరియా మరియు నానో డిఏపి ల వాడకం పై రైతు లకు అవగాహన కల్పించమన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు రాజనారాయణ,వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, సొసైటీసీఈఓలు శోభారాణి, గోపాల్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



# బస్తీ దవాఖాన నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

జిల్లా కేంద్రంలోని బస్తి దవాఖానల నిర్మాణ పనులను శుక్రవారం రోజున మున్సిపల్ కమీషనర్ ఆశ్రిత్ కుమార్ ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు. పట్టణంలోని ఆర్ డి ఓ కార్యాలయం వద్ద ఉన్న బస్తి దవఖానను పరిశీలించారు. బస్తీ దవాఖానాలో వర్షపు నీటికి గోడకు తేమ రావడం గమనించి వెంటనే మరవ్మత్తు చేయించాలని అధికారులను ఆదేశించారు. బస్తి దవఖానలో ఉన్నటువంటి శౌచాలయాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. భవనం పై భాగం స్లాబ్ పైన ఆకులు ,చెత్త ఉండకుండా చూసుకోవాలని లేనిచో వర్షపు నీరు నిలిచి స్లాబ్ పాడవుతుందన్నారు. ఎన్ జి ఓ కాలనీ లోని నూతన బస్తీ దవాఖానా నిర్మాణ పనులను పరిశీలించారు. కింద అంతస్తులో గదుల నిర్మాణ పనులను,పైన అంతస్తులో స్లాబ్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని అధికారులను, కాంట్రాక్ట్ ని ఆదేశించారు. ఇందిరమ్మ కాలనీ వైపున ఉన్నటువంటి బస్తి దవాఖానాలో ఏవైనా మరమ్మత్తు పనులు ఉన్నాయ అని అడిగి తెలుసుకున్నారు.వాష్ బేషన్, శౌచాలయాల్లో మరమ్మతులు చేయాలని ఆదేశించారు. టి హెచ్ ఆర్ నగర్ లోని స్లాబ్ స్థాయిలో ఉన్న బస్తీ దవాఖానా నిర్మాణ పనులను పరిశీలించారు. కమిషనర్ వెంట డిప్యూటీ ఈ ఈ ప్రేరణ , ఏ ఈ ఈ లు పృథ్వీ,శ్రీనాథ్ , డాక్టర్ శ్రీకాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ హరితహారం లో మొక్కల పంపిణీ

**తూప్రాన్ మేజర్ న్యూస్**



మానవులకు చెట్లు చాలా ముఖ్యము వాటిని ప్రతి ఒక్కరూ నాటి సం రక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు, శుక్రవారం తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టంగా నిర్వహిస్తున్న వనమోత్సవం కార్యక్రమంలో భాగంగా తూప్రాన్ పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ లో మొక్కలు పంపిణీ చేశారు, అలాగే ఎనిమిదో వార్డులో వాడు ప్రజలకు పంపిణీ చేశారు, పురపాలక సంఘానికి 50, వేలమొక్కలు పంపిణీ టార్గెట్గా ఇవ్వగా వాటిలో భాగంగా ఇంటింటికి ఆరు మొక్కలు చొప్పున 8 వార్డు రావెల్లి, డబల్ బెడ్ రూమ్ లో పంపిణీ చేపట్టారు, ఈ కార్యక్రమంలో శానిటేషన్ భాస్కర్, మధు, అంగన్వాడి టీచర్స్, ఆశ వర్కర్, హెల్త్ డిపార్ట్మెంట్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## బ్రహ్మోత్సవంలో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి..



**దుబ్బాక మేజర్ న్యూస్:**

దుబ్బాక పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో చతుర్ధ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా జరుగుతున్న పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక ప్రాంతంలో ఇంత గొప్పగా గుడి నిర్మించుకుని పూజించుకోవడంలో దుబ్బాక ప్రజల కృషి అభినందనీయమని కొనియాడారు. కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు దుబ్బాక ప్రాంత ప్రజలపై ఉండాలని పాడి పంటలతో వర్షాలతో ఈ ప్రాంతం విరాజిల్లలని వారు ఆకాంక్షించారు.

## యూరియా కోసం చెప్పుల క్యూలైన్

**నంగునూరు మేజర్ న్యూస్,**

నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల రైతులు యూరియా కోసం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పంటలకు యూరియా కావాల్సిన సమయంలో అందుబాటులో లేకపోవడంతో రైతులు ఆందోళన గురవుతున్నారు. శుక్రవారం సిద్ధిపేట నంగునూరు మండలంలోని పాలమాకుల పీఏసీఎస్ కార్యాలయం ముందు రైతులు ఉదయం నుండే క్యూ లైన్లో నిల్చున్నారు. కాగా ఒక్కో రైతుకు ఒకటి లేదా రెండు యూరియా సంచులు ఇవ్వడంతో చేసేది లేక తీసుకెళ్తున్నారు. నాలుగైదు గంటల పాటు రైతులు క్యూలైన్ లో నిలబడే ఓపిక లేక తమ చెప్పులను క్యూ లైన్ లో పెడుతున్నారు. కొంతమంది రైతులకు మాత్రమే యూరియా లభించింది. యూరియా అందని రైతులు నిరాశతో వెనుదిరిగారు. ఆవేదనతో ఆవేశానికి లోనైన కొందరు రైతులు ప్రభుత్వాన్ని నిందిస్తూ కొందరు, తీవ్ర పదజాలంతో దూషిస్తూ మరి కొందరు రైతులు తిరిగి వెళ్ళి పోయారు. ఇలా ప్రతిరోజు ఏదో ఒకచోట యూరియా కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



## అప్డేటెడ్ ఆధార్ ఉంటేనే ఉచిత ప్రయాణం..

### టి ఎస్ అర్ టి సి అధికారులు..

**దుబ్బాక మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టి ఎస్ అర్ టి సి) బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం అమలులో కొన్ని కొత్త నిబంధనలు తీసుకొచ్చారు. ఈ పథకాన్ని సక్రమంగా వినియోగించుకోవాలంటే మహిళలు తమ ఆధార్ కార్డును తప్పనిసరిగా అప్డేట్ చేయించుకోవాలని అధికారులు స్పష్టం చేశారు.

ఆధార్ కార్డుపై ఫోటోతో పాటు తెలంగాణ చిరునామా కూడా అప్డేట్ అయి ఉండాలని పేర్కొన్నారు. ఈ పథకం దుర్వినియోగాన్ని నివారించడానికి ఉద్దేశించిందని అధికారులు చెబుతున్నారు.

ఉమ్మడి ఏపీ ఆధార్ కార్డులు తిరస్కరణ..

ఈ నిబంధనల అమలులో భాగంగా నిర్మల్ జిల్లాలోని భైంసా నుంచి నిజామాబాద్ వెళ్తున్న ఒక బస్సులో ఒక సంఘటన జరిగింది. కొందరు మహిళలు పాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చిరునామా ఉన్న ఆధార్ కార్డులను చూపించగా కండక్టర్ వారికి జీరో టికెట్ ఇవ్వడానికి నిరాకరించారు. దీంతో మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటన తర్వాతే అధికారులు అప్డేట్ అయిన ఆధార్ కార్డుల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఉమ్మడి ఏపీ అడ్రస్ ఉన్న కార్డులు చెల్లవని వారు స్పష్టంగా తెలిపారు.

పథకం సక్రమత కోసం కొత్త నిబంధనలు

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఉచిత బస్సు ప్రయాణం పథకం అర్హులైన మహిళలకు మాత్రమే చేరేలా చూడటమే ఈ నిబంధనల ప్రధాన ఉద్దేశ్యం అని అప్డేట్ కాని ఆధార్ కార్డులతో ఇతర రాష్ట్రాల మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకునే అవకాశం ఉందని అధికారులు భావించారు. అందుకే ఆధార్ కార్డులో తెలంగాణ చిరునామా ఉన్నవారికే ఈ అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. మహిళలు తమ ప్రయాణం సులభంగా సాగేందుకు వీలుగా తమ ఆధార్ కార్డులను త్వరగా అప్డేడేట్ చేయించుకోవాలని అధికారులు సూచించారు.



## ఆత్మీయ అనుబంధానికి ప్రతీక రక్షా బంధన్...

- జిల్లా ప్రజలకు రక్షా బంధన్ రాఖి పౌర్ణమి శుభాకాంక్షలు...
- మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**



జిల్లా ప్రజలకు మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు రాఖీ పౌర్ణమి రక్షా బంధన్ పర్వదిన సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు.. ఈ సంద ర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ అక్కాతమ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల అనుబం దానికి ప్రతీక ఈ రక్షా బందన్ అని అన్నారు.. ఈ మంచి అనుబంధాన్ని ఆప్యాయతను పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవలని ఆకాం క్షించారు. ఈ పండుగను అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారని చెప్పారు. అక్కతమ్ముళ్ల, అన్నా చెల్లెల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక అని.. సోదరుడు సోదీరిమణుల అనురాగానికి సంకేతమైన ఈ పండుగను కుటుంబ సభ్యులందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## కిర్బీ కంపెనీలో సిఐటియు ను గెలిపించండి

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కిర్బీ కంపెనీ కార్మికుల హక్కుల కోసం సిఐటియు విజయం సాధించాలని మల్లేపల్లి క్రౌన్ బీర్ ఇంటర్నేషనల్ సిఐటి నాయకులు ప్రచారం నిర్వహించారు కార్మికులకు ఎల్లప్పుడూ అండగా నిలిచేది, సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేసేది సిఐటియు మాత్రమేనని నాయకులు స్పష్టం చేశారు.“మన బలం ల మన యూనియన్” నినాదాలతో కార్మికుల్లో ఉత్సాహం రేకెత్తించారు. చుక్కా రాములు, మల్లేశం, సాయిలు, జిల్లా సిఐటియు నాయకులు, నాయ కులు కలిసి కార్మికులను మద్దతు కోరారు. సిఐటియు విజయం సాధిస్తే, కార్మిక హక్కుల పరిరక్షణ మరింత బలపడుతుందని వారు నమ్మకం వ్యక్తం చేశారు.



# భవిష్యత్తుని ఊహించి అభివృద్ధి దిశగా అడుగులు

**స్వాతి ప్రమోటర్స్ వెంచర్స్**
**కొండాపూర్ మండలంలో రీజనల్ రింగ్ రోడ్డు దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి**
**గ్రామస్తులకు, రైతులకు వారి**
**భూములకు రేటు పెరుగుతుంది లాభాలు**
**చుట్టుపక్కల గ్రామాలకు మౌలిక వసతులు కల్పిస్తున్నాం**




**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలంలో భవిష్యత్తు అవసరాలను ముందుగానే అంచనా వేసి అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు వేస్తున్న స్వాతి ప్రమోటర్స్ అండ్ వెంచర్స్ మునిదేవునిపల్లి, శంకర్ పల్లి హిల్స్ (ఫేస్ 1 , 2, 3), తొగర్ పల్లి, న్యూ కొండాపూర్ టౌన్షిప్ (ఫేస్ 1, 2), మాచేపల్లి, రేరా హిల్స్ (ఫేస్ 1, 2) గ్రామాలలో విస్తృత స్థాయిలో DTCP అనుమతులతో లేఔట్లు రూపొందిస్తోంది. ప్రభుత్వం ప్రతిపాదించిన రీజనల్ రింగ్ రోడ్ ప్రాజెక్టును దృష్టిలో పెట్టుకొని, గత ఐదేళ్లుగా ఈ లేఔట్లు భవిష్యత్తులో పెట్టుబడిదారులకు మాత్రమే కాకుండా గ్రామస్తులకు, రైతులకు కూడా లాభాలు చేకూరుస్తున్నాయి. రైతుల భూముల విలువ గణనీయంగా పెరుగుతుండగా, గ్రామాల్లో రహదా రులు, రవాణా సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు మెరుగుపడుతున్నాయి.వెంచర్స్ పేర్లు కూడా హైదరాబాదులోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌ల మాదిరిగా చరిత్రలో నిలిచిపోయేలా దూరదృష్టితో పెట్టడం స్థానికు లకు ఆనందం కలిగిస్తోంది. కొండల మధ్యలో, స్వచ్ఛమైన గాలి, సహజ వాతావరణంతో ఈ ప్రాజెక్టులు రాబోయే తరాల భవిష్యత్తుకు పునాది కానున్నాయని వెంచర్ నిర్వాహకులు తెలిపారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

**ఆకుపచ్చ తెలంగాణే లక్ష్యం.......**
**ఇంటింటికి మొక్కల పంపిణీ...**
**మొక్కల సంరక్షణ బాధ్యతగా భావించాలి....**



**సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

వంద రోజుల కార్యచరణ ప్రణాళిక లో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచి ఆకుపచ్చని తెలంగాణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున సిద్ధిపేట పురపాలక సంఘంలోని 31,32 వార్డులలో ఇంటింటికి మొక్కలను చైర్ పర్సన్ కడవెరుగు మంజుల రాజనర్సు ,వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కమిషనర్ అశ్రిత్ కుమార్ ఇంటికో మొక్క వంతున పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగ పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. సరైన సమయంలో వర్షాలు పడాలన్న వాతావరణం సమతుల్యం ఉండాలన్న మొక్కలను కాపాడాలన్నారు. ఇంటింటికీ మొక్కల పంపకం కార్యక్రమం చేపడుతున్నామని మొక్కలు నాటడంతో పాటు కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందన్నారు. సిద్ధిపేట పట్టణాన్ని స్వచ్ఛదనంలోనే కాకుండా పచ్చదనంలోనూ ముందుంచాలన్నారు. జామ,గులాబీ, మల్లె,ఉసిరి, నిమ్మ,కరివేపాకు, నూరు వరహాలు,గోవర్ధన వంటి పలు మొక్కలను అందచేశారు. మొక్కలు నాటి ప్రకృతికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. అనంతరం గాంధీ చౌక్ వద్ద చుట్టూ ఉన్న దుకాణదారులతో కలిసి వేపచెట్టు నాటడం జరిగింది. నాటిన వేప చెట్టు పెరిగి నీడనిచ్చే వరకు ముఖ సంరక్షణ బాధ్యత దుకాణదారులు తీసుకోవాలని సూచించారు. 4 రోజులలో అన్ని వార్డులలో ప్రతి ఇంటికి మొక్కలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మొయిజ్, తాడూరీ సాయిశ్వర్, ప్రేరణ,పృథ్వీ,శ్రీనాథ్ తో పాటు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాజిపల్లి సర్వే సంఖ్య 181లో అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారుల చర్యలు



**తాసిల్దార్ దేవదాస్**

జిన్నారం మేజర్ న్యూస్:గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని కాజిపల్లి సర్వే సంఖ్య 181లో జోరుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులపై స్పందించిన తాసిల్దార్ దేవదాస్ ఆదేశాల మేరకు ఆర్ఐ జయప్రకాష్ నారాయణ జెసిబి తో అక్రమ నిర్మాణాలను కూల్చివేతలు చేశారు.

# సామూహికంగా మహిళలు వరలక్ష్మీ వ్రతాలు



**పెద్ద శంకరంపేట.. మేజర్ న్యూస్**

శ్రావణమాసం వరలక్ష్మి వ్రతం పురస్కరించుకొని పెద్ద శంకరం పేట లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో శుక్రవారం మహిళలు అధిక సంఖ్యలో సామూహిక వరలక్ష్మి వ్రతాలను వైభవంగా నిర్వహించారు.. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో అమ్మవారికి సామూహికంగా మహిళలు వరలక్ష్మీ వ్రతాలు చేశారు. పూజారి రాయల కృష్ణ శర్మ పంతులు వరలక్ష్మి వ్రతం యొక్క విశిష్టతను వివరించడంతోపాటు .. మహిళలతో సామూహికంగా వరలక్ష్మి వ్రతాల పూజలను చేయించారు. శిశు మందిర్ పాఠశాలకు కంప్యూటర్ అందజేత ..పెద్ద శంకరంపేటలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలకు పాఠశాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దాదిగారి గంగాధర్ క్రాంతి లాల్ లు 25 వేల రూపాయలు విలువచేసే కంప్యూటర్ ను అందజేశారు..ఈ కార్యక్రమంలో శిశు మందిర్ పాఠశాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దాదిగారి గంగాధర్. క్రాంతి లాల్. ప్రబంధ కార్మిక సభ్యులు పూర్వ విద్యార్థులు బోట్ల ప్రకాశం. శ్రావణ్ కుమార్. గాండ్ల సంగమేశ్వర్.. రవి వర్మ శైలేష్. సీతారామారావు.. సతీష్ గౌడ్ సర్వేశ్వర్.. కృష్ణమూర్తి. ప్రధాన ఆచార్యులు వీరప్ప... ఆచార్య బృందం లక్ష్మీనారాయణ జైహింద్ రెడ్డి శ్రీనివాస్ మాతాజీలు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# ఆత్మీయతా రక్షణకవచం రక్షాబంధన్.......

**మిరుదొడ్డి, మేజర్ న్యూస్.....**



రాఖీ పౌర్ణమి పండుగ వేడుకలను శుక్రవారం రోజున మండల కేంద్రంలోని విజ్ఞాన భారతి స్కూల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు.నేను నీకు రక్షా నీవు నాకు రక్షా మనం ఇద్దరం దేశానికి రక్షా అంటూ విద్యార్థులు ఒకరికి ఒకరు చెప్పుకుంటూ రక్షలు కట్టుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సత్తు సుజాత మాట్లాడుతూ ముందుగా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు రాఖీపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.రాఖీ పౌర్ణమి అక్కాచెల్లి అన్నాతమ్ముళ్ల ఆత్మీయ బంధానికి రక్షణ కవచం రక్షాబంధన్ అని చెప్పారు .తరతరాలుగా భారతదేశ సంస్కృతులు ఉమ్మడి కుటుంబాల ఆత్మీయత అనుబంధాలు ప్రేమానురాగాలు వాత్సల్యానికి ఎల్లవేళలా విడిపోని బంధమై కళాత్మక జీవన సౌందర్యాన్ని బలోపేతం చేస్తూ పరిమళిస్తుంటాయన్నారు. ప్రపంచ దేశాలకు అంతుపట్టని భారతజాతి సంస్కృతి సంప్రదాయం ఆచార వ్యవహారాలు ఉమ్మడి కుటుంభం భిన్నత్వంలో ఏకత్వం ఐక్యత వారిని మంత్ర ముగ్ధులను చేస్తున్నవని, సంస్కృతిని ఎల్లవేళలా కాపాడుకుంటూ రాఖీ పౌర్ణమి అందరి జీవితాల్లో సుఖసంతోషాలు శాంతిసౌభాగ్యాలు ఐకమత్యం, పెంపొందించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు, సంపత్,స్వప్న, మంగ, జ్యోత్స్న, తార తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో భారీగా పెట్టుబడులే లక్ష్యంగా

# నూతన పారిశ్రామిక విధానాన్ని అమలు



(మొదటి పేజీ తరువాయి..)ం

లక్ష్యంగా నూతన పారిశ్రామిక విధానాన్ని అమలు చేస్తున్నామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. తోషిబా విద్యుత్ పరికరాల తయారీ పరిశ్రమలో ప్రారంభించిన ఈ యూనిట్ల ద్వారా 400 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిసస్తాయని తెలిపారు. ఆనతి కాలంలోనే తెలంగాణ తయారీ రంగంలో దేశానికి దిక్సూచిగా మారింది. 2024 -25 లో ఇండస్ట్రియల్ అవుట్ పుట్ రూ.2.77 లక్షల కోట్లు. ఇందులో 48 శాతం వాటా తయారీ రంగానిదే. 9 నెలల్లోనే రూ.లక్ష కోట్ల విలువైన మార్చండైజ్ ఎక్స్ పోర్ట్స్ రాష్ట్రం నుంచి జరిగాయి. జీఎస్ డీపీ వృద్ధి రేటు 8.2 శాతం. ఇది జాతీయ సగటు కంటే ఎక్కువ అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. తెలంగాణ ను రెన్యువబుల్స్ ఇంజిన్ ఆఫ్ ఇండియా గా మార్చాలనే సంకల్పంతో క్లీన్ గ్రీన్ ఎనర్జీ పాలసీ - 2025 ను తీసుకొచ్చాం. ఇప్పటికే క్లీన్ ఎనర్జీలో రూ.29వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించగలిగాం. 2030 నాటికి న్యూ రెన్యువబుల్ కెపాసిటీని 20వేల మెగా వాట్లకు పెంచేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నాం అని తెలిపారు. ఈ ఏడాది 2025 ఏప్రిల్ మాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ పర్యటన సందర్భంగా చేసుకున్న అవగాహన ప్రకారం కొత్త ప్లాంట్ ప్రారంభం అయినదని, రూ. 562 కోట్ల పెట్టుబడులకు సంబంధించి తోషిబా కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ చేసుకుంది. బుల్లెట్ ట్రైన్ స్పీడ్ తో ఈరోజు రూ.177 కోట్లతో ఏర్పాటు చేయబోయే ఈహెచ్ వీ పవర్ ట్రాన్స్ఫార్మర్ల ప్లాంట్ విస్తరణ పనులకు భూమి పూజ నిర్వహించుకున్నాం. రూ.65 కోట్లతో ఏర్పాటు చేసిన స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ సీ ఆర్ జీవో కోర్ ప్రాసెసింగ్ సెంటర్, రూ.105 కోట్లతో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ సర్జ్ అరెస్టేర్ ను ప్రారంభించుకున్నాం. ఈ పెట్టుబడులతో ఎనర్జీ రంగంలో తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తం అవుతుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వం యంగ్ ఇండియా పాలసీని అమలు చేస్తోంది. యువతకు నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్ ప్రోత్సాహం, ఆధునిక టెక్నాలజీ పరిజ్ఞానం అందించడంలో కీలక పాత్ర పోషిస్తోందనీ తెలిపారు. పెట్టుబడులకు ఆధునిక ప్రపంచం హైదరాబాద్ అని అన్నారు. టెక్నాలజీ అంటే తెలంగాణ ,హైదరాబాద్ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమలను ప్రోత్సహిస్తుంది అని ,ఇది ఒక చరిత్మకమైన ఘట్టం అని తెలిపారు.ఇండియా - జపాన్ ల మధ్య ప్రేమ పూర్వక అనుబంధం ఉందనీ గుర్తు చేశారు. తెలంగాణ లో నూతన పారిశ్రామిక విధానం అమలు చేస్తున్నామని ,అలాగే ఉద్యోగ కల్పన లోనూ తెలంగాణ ముందుందనీ తెలియజేశారు.ఐటీ క్యాపిటల్ గా హైరాబాద్ ఎదుగుతుందని.రుద్రారంలో ప్రారంభం ద్వారా భవిష్యత్తు విద్యుత్ పరికరాల అవసరం తీరుతాయన్నారు.పాలసీ పర్ఫామెన్స్ లో తెలంగాణ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని.సంగారెడ్డి కి రైసింగ్ కారిడార్ గా రుద్రారం మారుతుందని చెప్పారు.దీర్ఘకాళిక సంబంధాల బలోపేతమే లక్షంగా తెలంగాణతో భారీగా పెట్టుబడులు రాబడుతున్నామన్నారు.గ్రీన్ ఎనర్జీ సెక్టర్ కు ప్రోత్సాహం అందిస్తున్నామని..తెలంగాణలో పెట్టుబడులకు జపాన్ కంపెనీలు ఉత్సాహంగా ఉన్నాయన్నారు. విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగానే విద్యుత్ పరికరాల తయారీ కంపెనీలు ఉండాలని ఆకాంక్షించారు.తోషిబా ఈ విషయంలో ముందు వరసలో ఉందన్నారు. స్కిల్ ఇండియా యూనివర్సిటీ , డీట్ లాంటి నూతన ఉద్యోగ ,ఉపాధి కేంద్రాలను ప్రారంభించాం అని తొషిభ కంపెనీ జపాన్ బుల్లెట్ ట్రైన్ కంటే ఫాస్ట్ గా వస్తువులు తయారీ చేస్తుందనీ వివరించారు. టెక్నాలజీ లో తోషిబా ఒక ప్రత్యేకమైనదన్నారు.కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ... పరిశ్రమలో నూతన ఉద్యోగాల కల్పన ద్వారా.. కార్మికుల జీవితాల్లో వెలుగులు పంచాలన్నదే తన సంకల్పం అన్నారు. తోసిబాలో ఆధునిక టెక్నాలజీని వాడుతున్నారని. తద్వారా కార్మికులకు శ్రమ తగ్గుతుందని చెప్పారు. ఈ ప్రాంతానికి పారిశ్రామిక అభివృద్ధికి మరిన్ని పెట్టుబడులకు దారితీయనున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, జపాన్ ఎంబసీ ఎకనామిక్ డెవలప్మెంట్ మంత్రి క్యోకో హొకుగో ,తోషిబా కార్పొరేషన్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ హీరోషి కనెట , జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తుల్జా నాయక్ , ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు , ప్రజాప్రతినిధులు ,తోషిబా పరిశ్రమ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.



## టివివిపి ను త్వరలో సెకండరీ హెల్త్ డైరెక్టరేట్ గా అప్ గ్రేడ్ చేస్తాం .

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి..**



..తెలంగాణ వైద్య విధాన పరిషత్ లో ఖాళీగా ఉన్న సివిల్ అసిస్టెంట్ సర్జన్ (సీఏఎస్) 1690 డాక్టర్ పోస్టుల భర్తీ చేసేందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహా గ్రీన్ సిగ్నల్. నాన్ టీచింగ్ విభాగం లో డిఎంయు డిహెచ్ ,టివివిపి లలో టైం బాండ్ ప్రమోషన్ ల భర్తీలో వయోపరిమితి పెంపు పై కామన్ నిబంధనలు రూపొందించటానికి ఎక్సపర్ట్ కమిటీ తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధుల సమావేశం లో మంత్రి దామోదర్ రాజనర్సింహా వెల్లడి .

### స్వాగతించిన ప్రభుత్వ డాక్టర్ల సంఘం ప్రతినిధులు.

టీజిజిఏ డాక్టర్ల సంఘం ప్రతినిధులతో శుక్రవారం ,సంగారెడ్డి లోని తన నివాసం లో మంత్రి దామోదర్ రాజనర్సింహా సమావేశమయ్యారు. ఈ సమావేశం లో తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టివివిపి) ను డెరెక్టర్ సెకండరీ హెల్త్ గా త్వరలో అప్ గ్రేడ్ చేస్తామన్నారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా. వైద్య విధాన పరిషత్ ను డైరెక్టర్ సెకండరీ హెల్త్ గా అప్ గ్రేడ్ చేయడం వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు దోహద పడుతుందన్నారు. ఇటీవల రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీ లలో సేవలు అందిస్తున్న అసోసియేట్ ప్రొఫెసర్స్ లను ప్రొఫెసర్స్ గా పెద్ద ఎత్తున పదోన్నతులు కల్పించినందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహా కి తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఇది చారిత్రాత్మక నిర్ణయమన్నారు. రాష్ట్రంలోని డాక్టర్లు అంతా హర్షం వ్యక్తం చేశారని మంత్రికి అసోసిషన్ ప్రతినిధులు వెల్లడించారు.ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించారు . తెలంగాణ వైద్య విధాన పరిషత్ లో ఖాళీగా ఉన్న సివిల్ అసిస్టెంట్ సర్జన్ (సీఏఎస్ ) 1690 డాక్టర్ పోస్టుల భర్తీ చేసేందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహా సానుకూలంగా స్పందించారు. డాక్టర్ల పోస్టుల భర్తీకీ తెలంగాణ మెడికల్ బోర్డు త్వరగా విధివిధానాలు రూపొందించాలని మంత్రి దామోదర్ ఈ సందర్భంగా ఆదేశించారు . నాన్ టీచింగ్ విభాగం లో డిఎంయు , డిహెచ్ ,టివివిపి లలో టైం బాండ్ ప్రమోషన్ ల భర్తీలో వయోపరిమితి పెంపు పై కామన్ నిబంధనలు రూపొందించటానికి ఎక్సపర్ట్ కమిటీ నీ నియమిస్తామన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహా. డాక్టర్ల సమస్యల పై అసోసియేషన్ ప్రతినిధులు చేసిన విజ్ఞప్తి పై మంత్రి దామోదర్ రాజనర్సింహా సానుకూలంగా స్పందించారు . ఈ సమావేశం లో తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షులు డా . నరహరి , సెక్రెటరి జనరల్ డా . లాలు ప్రసాద్ , డా రాహుఫ్ , డా.వినయ్ కుమార్డా, .గోపాల్.క్రాంతి , డా . అశోక్ , డా.రామ్ సింగ్ లు పాల్గొన్నారు .



## ఘనంగా పండుగ సాయన్న జయంతి

**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

తెలంగాణ రాబిన్ హుడ్ పండగ సాయన్న ముదిరాజ్ జయంతిని పురస్కారించుకొని పట్టణంలోని హౌజింగ్ బోర్డు రాకేష్ ముదిరాజ్ నివాసంలో పండుగ సాయన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పేదల హక్కుల కోసం పోరాడిన పోరాట యోధుడు, సామాజిక న్యాయానికి చిహ్నం, మన తెలంగాణ రాబిన్ హుడ్ పండగ సాయన్న ముదిరాజ్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చికారీ శ్రీనివాస్, మొగుడంపల్లి గోపాల్, జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీకాంత్ ముదిరాజ్, బీసీ జేఏసీ రాకేష్ ముదిరాజ్, హనుమంత్, జహీరాబాద్ నియోజకవర్గ ఎన్ఎంఆర్ అధ్యక్షులు బొయిని రవి ముదిరాజ్, మహేష్ ముదిరాజ్, పాల్గొన్నారు. అనంతరం ముదిరాజ్ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో మునిపల్లి మండల పరిధిలోని కంకోల్ గ్రామంలో పండుగ సాయన్న చిత్ర పటంతో ర్యాలీ నిర్వహించారు. కంకోల్ గ్రామంలోని ప్రధాన 65వ నెంబర్ జాతీయ రహదారి పక్కన పండుగ సాయన్న విగ్రహం ఏర్పాటుకు కృషి చేయడం జరిగింది. అనంతరం అన్నదానం కార్యక్రమం చెపట్టారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు బొల్గర్ సంగప్ప, రఘు, నర్సింలు, జగదీష్, గాండ్లా పెంటయ్య, కంకోల్, పెద్దచేల్మేడ, అంతారం గ్రామాల ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వరలక్ష్మి వ్రతం పూజలు.

**కొండాపూర్ మేజర్ న్యూస్**

వరలక్ష్మి వ్రతం పురస్కరించుకొని మండల పరిధిలోని మనసాన్పల్లి గ్రామ సమత పాఠశాలలో పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి విద్యార్థులు మాతృమూర్తుల సమక్షంలో సామూహికంగా అత్యంత వైభవంగా వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా పెంటా రెడ్డి, ముఖ్యఅతిథిగా గాయత్రి హాజరై వ్రత వైభవాన్ని విద్యార్థులకు విద్యార్థిని తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా దావల్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ వరలక్ష్మి వ్రతం సందర్భంగా కోరుకున్నారు. సమత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి. దావల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.